WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్థాయి రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
సోమవారం 02 సెప్టెంబర్ 2024
పేజీలు : 8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# గాలివాన బీభత్సం



12

- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇనుగుర్తి మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు
- పొంగిపోర్లిన వాగులు వంకలు
- వరదతో మునిగిన సబ్ స్టేషన్
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- అధిక సంఖ్యలో నష్టపోయిన రైతులు



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- ప్రజా జీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోండి.
- కటాక్షపూర్ మత్తడి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయిస్తాం.
- మత్తడి పై నడుచుకుంటూ దాటిన మంత్రి సీతక్క

-11లో

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం...



మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ తూర్పు సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు....వరదల వలన ముంపుకు గురైన బా ది తులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించిన కొండా మురళీధర్ రావు.....వరంగల్ తూర్పు నియోజక వ ర్గం లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు తో కల సి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ నగర్, ఎం ఎన్ నగర్, ఎన్టీఆర్ నగర్, అండర్ బ్రిడ్జ్, తెలంగాణ కాలనీ, ప్రాంతాల్లో పర్యటిం చారు. భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని వారు తెలిపారు. అతి భారీ వర్షాల నేపద్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జిడబ్ల్యూ ఎంసీ స సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వం దలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించేందుకు 25 పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచామని అన్నారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రాం గాని కి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు.

# జోరు వానలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝూన్సీ రెడ్డి గ్రామాలలో పర్యటన.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి.:స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకుజోరు వా నలో సైతం పర్యటన వరద బాధితులను పరామర్శిస్తూ ధై ర్యాన్ని అందిస్తున్న నియోజ కవర్గ ఇన్చార్జ్ హనుమండ్ల ఝూ న్సీ రాజేందర్ రెడ్డి.వరంగల్ జిల్లా,రాయపర్తి మండలం, పో తిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటిం చిన నియోజకవర్గ ఇన్చార్జ్ హ నుమాన్ల ఝూన్సీరెడ్డి,గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న, చెరు వును, పరిశీలించారు, భారీ వర్షాల కారణంగా, రహదారికీ అడ్డంగా, పడి,ఉన్న చెట్లను తొలగించి,ప్రజల జీవన పరిస్థితులు అడిగి తెలు సు కుని, ప్రజలకు ధైర్యం చెప్పి,అండగా ఉండాలని అధికారులను ఆదే శించిన నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి.బారి వర్షాల నేపత్యంలో ఎవరు బయటకు రావద్దు, నియోజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు మీ మీ గ్రామాలలో ప్రజలకు సహాయ సహకారాలు అందివాలి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి.ఝూన్సీ రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్ర పెల్లి లో భారీ వర్షాలకు ఇల్లు కూలి ఇద్దరికీ గాయాలు.ఆసుపత్రికి తరలింపు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ ఒకటి ప్రజా జ్యోతి.:గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారం ఇల్లు కూలి ఇద్దరికీ తీవ్ర గాయాలు ఐనా సంఘటన కాట్రపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.బాధితుల కథనం ప్రకారం కాట్రపల్లి గ్రామానికి చెందిన గుర్రపు సమ్మయ్య, యాకూబ్ అనే వ్యక్తులు రాత్రి కురిసిన భారీ వ ర్షానికి ఇల్లు గోడలు నాని వారి మీద పడడంతో యాకూబ్కు చేతికి కాలుకు తీవ్రగాయం కా వ డంతో ఆసుపత్రికి తరలించాలంటే గ్రామ సమీపంలో ఉన్న చెరువు మ త్తడి పోస్తుండడంతో అంబులెన్స్ దూరంగా నిలిచిపోయింది దీంతో గ్రా మస్తులు స్ట్రక్చర్ సాయంతో అవతలి ఒడ్డుకు దాటించి ఆసుపత్రికి వారిని తరలించారూ.గా నిరుపేద వారైనా వారిని ప్రభుత్వం ఆదుకొని సహా యం చేపట్టాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



# 33 ఏళ్ల తర్వాత మురిపెంగా కలుసుకున్న విద్యార్థులు,



శాయంపేట సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి : ఎప్పుడో 35 ఏళ్ల క్రితం పాఠాలు చదివి, చదువు ముగించుకొని వెళ్లిపోయిన మిత్రులందరూ ఆదివారం ఒకే వేదికగా కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990 - 91 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఒక్కటిగా కలుసుకొని ఆదివారం ఎస్ వీ కే కే ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమతో పాటు చదువుకొని అమరులైన విద్యార్థులకు, విద్యాబుద్ధులు బోధించి మరణించిన గురువులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థి దశలో తాము చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. తమకు తాము పరిచయ కార్యక్రమం కొనసాగించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు రవ్వ అంజయ్య, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, కల్లెడ రఘుపతి రెడ్డి, వనం సదానందం, పార్వతీదేవి, యతిపతి సత్యనారాయణ, వెల్దండి సుదర్శన్, బక్కి సదానంద రావు, జి. చంద్రమౌళి, సముద్రాల భాషాచార్యులు, కాయిత శ్రీనివాస్ లను పూలమాలలు, శాలువ, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ కన్వీనర్ శాగంటి స్వామి, కో కన్వీనర్స్ బాసాని విద్యాసాగర్, కాళేశ్వరపు ఇందిర, కోశాధికారులు వైనాల కుమారస్వామి, చిట్టిరెడ్డి మంజుల, కోఆర్డినేటర్ కందగట్ల గణేష్, కూరాకుల రవి, కోమటి శేఖర్, సామల సూర్యప్రకాష్, సభ్యులు పరమాత్మ, భద్రయ్య, ఎల్లేశం, కిషన్, సురేష్, శ్రీనివాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి.

ఎస్ ఐ. శ్రవణ్ కుమార్.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి.:శనివా రాత్రి నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మ ండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.వర్షాలకు వాగులు వం కలు చెరువులు నిండి పలు గ్రామాలకు భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నది. చెరువుల కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్ర మ త్తంగా ఉండాలి.లోతట్టు ప్రాంత ప్రజలు మరియు పురాతనమైన శి ధిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వె ళ్లాలని కోరుతున్నాము.విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ల పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి, గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమా దం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి స్థానిక పోలీస్ మరి యు రెవెన్యూ, విద్యుత్ అధికారులకు మరియు మండల పాలన అ ధికారులకు కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచార ఇవ్వాలని తెలియజేస్తున్నాము. అని తెలిపారు.

# బీజేవైఎం మండల అధ్యక్షునిగా మంచాల సుమన్ యాదవ్



రాయపర్తి మండలం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి.:బీజేవైఎం మండల అధ్యక్షులుగా రాయపర్తి గ్రామానికి చెందిన మంచాల సుమన్ యాదవ్ ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు నూనె అనిల్ ఈ సందర్భంగా నియామక పత్రాన్ని శనివారం అందజేయడం జరిగింది. అంతరం వారు మాట్లాడుతూ బీజేవైఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ మాట్లాడుతూ గతంలో విద్యార్థి పరిషత్ కార్యకర్త గా బీజేవైఎం మండల కార్యదర్శిగా బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. నమ్మిన సిద్ధాంతం కోసం పట్టిన జెండా కోసం అనునిత్యం చేసిన పనికి గుర్తింపుగా ఈ బాధ్యత ను అప్పగించినందున మండల పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని అలాగే బీజేపీ ప్రభుత్వ పథకాలను ప్రజలల్లో తీసుకువెళ్లేందుకు సహాయశక్తులకు కృషి చేస్తానని వారు అన్నారు. నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ గారికి కర్ర శ్రీనివాస్ రెడ్డి గారికి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ వడ్లకొండ రవి గడ్డం నరేంద్ర అన్న బూరుగు నవీన్ రాపాక ప్రశాంత్ అన్న పెండ్యాల గణేష్ గారికి గోరంట్ల ప్రభాకర్ గారికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు




## పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.

రాయపర్తి మండలము సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి.:గత రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. భారీ వర్షాల కారణంగా ముంపు గురైన కిష్టాపురం, మైలారం,పోతిరెడ్డి పల్లి, గ్రామాలలో ఆదివారం పర్యటించి బాధితులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.అనంతరం మండలంలోని శివరాంపురం గ్రామంలో వరంగల్- ఖమ్మం జాతీయ రహదారిపై విరిగి నేలకొరిగిన చెట్లను అధికారులు క్రేన్ల సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బారి వర్షాల నేపథ్యంలో ఎవరు బయటకు రావద్దని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ మీ గ్రామాలలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఈరెడ్డి నర్సింహ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.బి

# లోతట్టు ప్రాంతం విద్యార్థులను ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

## గూగుల్ సంతోష్ నాయక్



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 1. :లోతట్టు ప్రాంత విద్యార్థులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారిని అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ వాయుగుండంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్కడికక్కడ అత్యవసర సేవలందించేందుకు బృందాలు ఏర్పాటు చేయాలి అవసరమైతే సైన్యం సహాయం తీసుకోవాలి ప్రత్యేక హెలికాప్టర్ తెప్పించాలి,పూర్తిగా నిండిన చెరువులు కాలువలు తెగకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి ముఖ్యంగా రాష్టం లో ఉన్న అన్ని వసతి గృహాలు గురుకులాలో హాస్టల్ హెల్పర్ ఆఫీసర్స్ మరియు అధికారులు పిల్లలకి అందుబాటులో ఉండి పిల్లలకి భరోసా ఇవ్వాలని, ఎక్కడైనా వసతి గృహాలు ముంపునకు గురి అవుతుంది అన్ని అనుమానం ఉన్న ఎలాంటి సహాయ సహకారాలు కావాలి అంటే మా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ అన్ని జిల్లా కమిటీ వారికి చెప్పిన సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి పూర్తి సహకారం అందిస్తామని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్రం అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ అన్నారు, అలాగేసేవాలాల్ సేన నాయకులు శ్రేణులు ఎక్కడికక్కడ ఆపదలో ఉన్న బాధితులకు సహాయక చర్యలు అందించాలి.. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయి అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం అధికారులకు సెలవులు రద్దుచేసి 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ప్రమాదకరంగా ప్రవహించే వరదల్లో, చెరువులు, కాలువలు వద్దకు ఎవరు వెళ్ళవద్దు పోలీసులు ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షితంగా కాపాడాలి.

# 25 వార్డులో ఉన్న సెల్ టవర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1 .:భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీలోని 25 వ వార్డ్ లో ఉన్న సెల్ టవర్ ని తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ 25వ వార్డు శాఖ సమితి ఆధ్వర్యంలో స్థానిక సెల్ టవర్ వద్ద కాలనీ వాసులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా %ఎజూఱ% జిల్లా కార్యవర్గ సభ్యులు.. క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం నుండి సెల్ టవర్ ను తొలగించాలని ప్రజల నుండి ఎంత వ్యతిరేకత వచ్చినా తొలగించడం లేదని మళ్లీమళ్లీ ఆ సెల్ టవర్ ను రెన్యువల్ చేసి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని వెంటనే ఆ సెల్ టవర్ ని తొలగించాలని డిమాండ్ చేశారు గతంలో అనేక పోరాటాలు చేసినప్పటికీ ఆ సెల్ టవర్ కి స్థలాన్నిచ్చిన ఓనర్ ఈసారి రెన్యువల్ చేసుకోనని హామీ ఇచ్చి మళ్లీ రెన్యువల్ చేసుకున్నారని అతని స్వలాభం కోసం కాలనీలోని ప్రజలందరి ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని.. వెంటనే ఆ సెల్ టవర్ ని తొలగించాలని స్థానిక మున్సిపల్, జిల్లా అధికారులను కోరుతున్నామన్నారు.. ఈ సెల్ టవర్ దగ్గర ప్రజలే కాకుండా సుమారు 100 మీటర్ల దూరంలో ఒక పాఠశాల ఉందని అందులో అనేకమంది చిన్నారులు చదువుకుంటున్నారని ఈ సెల్ టవర్ రేడియేషన్ వల్ల ప్రజలే కాకుండా చిన్న పిల్లలు కూడా అనారోగ్య పాలవుతున్నారని అన్నారు ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో




సుమారు 100 మంది పాల్గొన్నారు ఈ సెల్ టవర్ ని తొలగించకపోతే దశలవారీగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేముల శ్రీకాంత్.. కాలనీవాసులు.. రాజేష్, మహేష్, రమేష్, రాంబాబు, సంతోష్, తోపాటు సిపిఐ నాయకులు.. యాకూబ్ పాషా, తిరుపతి, కృష్ణ, రజిత, సంధ్య, చందన, లావణ్య, వనిత, స్వరూప, తోపాటు సుమారు వందమంది పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**- ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దు**

**- కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు**

హన్మకొండ, సెప్టెంబర్01(ప్రజా జ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాల పరిస్థితిలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్పా బయటకు రావొద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.భారీ వర్షాల నేపథ్యంలో నాయిం



నగర్ బ్రిడ్జి క్రింద నుంచి నీరు సజావుగా వెళ్తున్న తీరు పరిశీలించారు.

# అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేయాలి

**సెప్టెంబర్ 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

**సిపిఎం మండల కార్యదర్శి కే   లింగయ్య**



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణ విముక్తులను చేయాలని సీపీఐ(ఎం) అయినవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాంకేతిక పేరుతో కాలయాపన చేయ కుండా, అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేసి, తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాలో జిల్లా లోని రుణమాఫీ కాని రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం. రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని, ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ అనేది సాహసోపేతమైన నిర్ణయమని, దాన్ని తాము స్వాగతించామన్నారు. తొలుత ప్రతి రైతుకూ రూ. 2లక్షలు అని చెప్పిన ప్రభుత్వం తర్వాత రైతు కుటుంబానికి అని మాట మార్చిందని, అది కూడా అందరికీ మాఫీ చేయడం లేదన్నారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రూ.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 18వేల కోట్లకు పైగా జమ చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపచేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ డిమాండ్ల సాధనకోసం సెప్టెంబర్ 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 10 గంటలకు జరుగు ధర్నాకు రైతులందరూ హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు...

# మండలప్రజలుభారీవర్షాలు ఉన్నందున అప్రమత్తంగాఉండాలి

**తహసీల్దార్**

టేకుమట్ల సెప్టెంబర్01 ప్రజాజ్యోతి న్యూస్ :ల్లావ్యాప్తంగా కురుస్తు న్నభారీవర్షాల నేపథ్యంలోచలివాగు, మానేరువాగు,లోతట్టు ప్రాంతాలప్రజలు అప్రమత్తంగా ఉండాలనితాహసిల్దార్ కే.విజయలక్ష్మి తెలిపారు. బంగా ళాఖాతంలో ఏర్పడ్డతీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారిదీనిప్రభా వంతో మూడురోజులుఅతి భారీవర్షాలుకురిసే అవకాశంఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపినందున మండల ప్రజలులోతట్టు ప్రాంతాలకు చలివాగు, మానేరువాగు సమీపంలోకి వెళ్లకూడదని పశువులనుమేతకు పంపకూడదని,చేపల వేటకువెళ్లకూడదని తహసిల్దార్ హెచ్చరించా రు. అలాగే అత్యవసర సమయంలోమండల కేంద్రంలో కాల్ సెంటర్ సెల్ 7995059388 కు ఫోన్లో సంప్రదించగలరు.



# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

**వరద తీవ్రత పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఎన్టీఆర్ నగర్ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం**

నర్సంపేట/ప్రజాజ్యోతి : రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. నేడు నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ను సందర్శించి వరద తీవ్రతను పరిశీలించారు, అధికారులు వరద తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, వరద ముప్పు పొంచి ఉన్నట్లయితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర ప్రజలతో మాట్లాడారు వారు సూచించిన విధంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని, కాలనీవాసులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు.ఎన్టీఆర్ నగర్ కు సీసీ రోడ్ల సౌకర్యం త్వరలోనే కల్పిస్తామని,కాలువలు వెడల్పు చేస్తామని హామీ ఇచ్చారు. వరద తీవ్రతను పరిశీలించిన వారిలో నర్సంపేట ఆర్డీఓ ,ఎమ్మార్వో, మున్సిపాలిటీ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్, పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, నర్సంపేట సిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగానికే విరమణ, సమాజ సేవకు కాదు,




ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,

శాయంపేట సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి : ప్రతి ఉద్యోగికి తమ ఉద్యోగానికే విరమణ ఉంటుంది కానీ సమాజసేవకు విరమణ ఉండదని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అభిప్రాయపడ్డారు. మండల కేంద్రానికి చెందిన కిసాన్ రైతు మండల అధ్యక్షుడు మాదిరెడ్డి ప్రపంచరెడ్డి సోదరుడైన మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం హనుమకొండలోని ఎం టి ఆర్ గార్డెన్ లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఉపాధ్యాయునిగా గత 38 సంవత్సరాలుగా మహిపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం మహిపాల్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల నాయకులు చిందం రవి, అబ్బు ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి పూస మధు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కొండూరు గ్రామపంచాయతీ కారోబార్ గుడెల్లి నరేష్ భవ్యశ్రీ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన రాయపర్తి బి.ఆర్.ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధుమాజీ ఉపసర్పంచ్ కొమ్ము రాజు,బి .ఆర్ .ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు షహరాజ్ పాషాసీనియర్ నాయకులు అద్దూరి శ్రీనివాస్, గ్రామ బి.అర్.ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మైను పాషా తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నాగపూర్ లో ప్రత్యేక పూజలు చేసిన చైర్ పర్సన్..



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి.:పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మహారాష్ట్ర నాగపూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన టేక్ డి గణేష్ మందిరంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాటాడుతూ పరకాల ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర యువజన నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## తెగిపోయిన రోడ్డును పరిశీలించిన తహసిల్దార్ .



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి.: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాలతో నడికూడ తహసిల్దార్ గుండాల నాగరాజు కంటాత్మకూర్ తాత్కాలిక మైన రోడ్డును పరిశీలించడం జరిగినది. కంటాత్మకూర్ గ్రామ సరిహద్దులో ఉన్న పరకాల నుండి హనుమకొండకు పోవు మార్గంలో కొత్తగా నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి తాత్కాలిక మైన రోడ్డును నిర్మించడం జరిగినది. ఈ రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు నిలిపివేయటం జరిగినది. ఈ మార్గంలో ప్రజలు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించవలసిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియా హేమానాయక్ , ఎం పి ఓ సాయి చరణ్, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రహదారిలి



జనగామ జిల్లా సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి ):- జనగామ జిల్లా కేంద్రం నుండి హుస్నాబాద్ వైపు వెళ్లే రహదారి గానుగుపహాడ్ వద్ద వరద తాకిడికి కొట్టుకు పోయినా సంఘటాన చోటుచేసుకుంది .అతిగా కురుస్తున్న భారీ వర్షానికి పైనుండి వస్తున్న వరదకి రోడ్డు మొత్తం కొట్టుకుపోవడం జరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు బయటికి రావద్దని అదికారులు కోరుతున్నా ఎరు.జనగామ హుస్నాబాద్ ఇరువైపులా భారీగా రాకపోకలు నిలిచిపోయాయి.

# గణేష్ నవ రాత్రుల ఉత్సవాలకు పోలీసు నిబంధనలు తప్పనిసరి,

### పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు,



శాయంపేట సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి : పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకో వాలని పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు సూచించారు. రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుందడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ అధికారులు పలు సూచనలు చేశారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి




### - తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ

హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్01(ప్రజా జ్యోతి): సెప్టెంబర్1 పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పెద్ద ఎత్తున ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో టిఈజేఏసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయుటలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేవరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని పేర్కొన్నారు.పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం అమలులోకి వచ్చు వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు.ఓ పి ఎస్ ని తిరిగి తీసుకురావాడమే తమ ప్రధాన డిమాండ్ గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ రాష్ట్ర బాధ్యులు లింగారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పెండెం రాజు,తెలంగాణ పెన్షినర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సర్వర్ హుసేన్, ప్రభుత్వ పెన్షనర్ల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఉద్యోగ,గెజిటెడ్అధికారులసంఘాలు, ఉపాధ్యాయ,లెక్చరర్ ,పెన్షనర్ల, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాలు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సంఘాల బాద్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పరకాల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.









బోకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.

పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు.

కుంకుమేశ్వర ఆలయంలో అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి...

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి.:పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే నివాసం, పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తీసుకొచ్చిన కేక్‌లను ఎంఎల్ఏ చే కట్ చేయించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అనేక చోట్ల దేవాలయాల్లో, మసీదులో, చర్చిలలో ప్రార్థనలు చేశారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు, ప్రభుత్వాసుపత్రిలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసారు. పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు. పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలోనూ, రామాలయంలోను ఆదివారం తన జన్మదినం సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణలచే దేవతలకు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వచ్చిన భక్తులకు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వైఫల్యాల వల్లే ప్రజలకు ఇబ్బందులు

గ్రామాల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

స్థానిక సమస్యలపై పార్టీ కార్యకర్తలు కదలాలి

ఎంసిపిఐ(యు) మండల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట/ప్రజాజ్యోతి :పాలకుల వైఫల్యాల వల్లే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముందస్తు ప్రణాళిక లేకుండా తమ ఇష్టానుసారం దోచుకోవడమే పరమావధిగా పాలన కొనసాగిస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు కదిలి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఎంసీపీఐ(యు) దుగ్గొండి మండల సమావేశం మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన గిర్నిబావిలోని ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో అతివృష్టి అనావృష్టి సంభవించినప్పుడు ప్రజలను కాపాడుకునే విధంగా ప్రణాళిక రూపొందించడంలో పాలకులు నిర్లక్ష్య వహిస్తూ వైఫల్యం చెందుతున్నారని ఈ క్రమంలో ప్రజలు ప్రాణ నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టంతోపాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో వివిధ ప్రాంతాలలో పేదల కాలనీలు గిరిజన ప్రాంతాలు గ్రామాలు నీటితో దిగ్బంధనంగా మారాయని పలుచోట్ల చెరువులు కుంటలు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తూ జనజీవనానికి ఆటంకంగా పరిణమించాయని రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఇప్పటికైనా ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ఈ క్రమంలో గ్రామ గ్రామాన హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిల్వ ఉన్న మురికి నీటిని వర్షపు నీటిని తొలగించి దోమలు ఈగలు క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తద్వారా ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు నాగెల్లి కొమరయ్య డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు మండల నాయకులు బుడిమే సురేందర్ డాక్టర్ గటికె కోటేశ్వర్ బత్తిని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం.ఆర్ వెంచర్ లో సీ.సీ కెమెరాల ఏర్పాట్లపై అవగాహన కార్యక్రమం.




పాల్గొన్న సీఐ నరేష్ కుమార్ .

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 1.:ఆదివారం రోజున భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని జి.ఎం.ఆర్ వెంచర్ నందు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు, వెంచర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు వాటి యొక్క ఆవశ్యకతపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి, స్థానిక సీఐ నరేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వెంచర్ లో జరిగే దొంగతనాలను, సకాలంలో గుర్తించడం కోసం కోసం మరియు కాలనీలో రక్షణ కోసం ఎంతగానో తోడ్పడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంచర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గిట్ల సంపత్ రెడ్డి కార్యదర్శి లక్ష్మణరావు కోశాధికారి తిరుపతి మరియు 50 మంది కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి) :సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

# దశదిన కర్మలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ నాయకులు



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి:కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి రాజు నాన్నమైన రాధమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు దశదిన కర్మ మండల కేంద్రంలోని శ్రీ సాయి లక్ష్మీ గార్డెన్ లోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు హాజరై రాధమ్మ చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జే ఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య, ప్రెస్ క్లబ్ నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, వేముల కిరణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముకిరాల మధువంశీ కృష్ణ బీజేపీ జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పాలకుర్తి రాకపోకలు బంద్



లింగాల గణపురం సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి ): గత రాత్రి నుండి ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని పటేల్ గూడెం వద్ద డ్యాం పనులు చేపడుతున్న సందర్భంలో తాత్కాలికి మట్టిరోడు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గండిపడి ప్రవాహం పెరగడంతో చేరుకుని లింగాల గణపురం ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జనగామ నుండి పాలకుర్తి కి వెళ్లే ప్రయాణికులు నేలపోగుల ,చిన్న మడూర్ మీదుగా వెళ్లాల్సిందిగా కుందారం, చీటూరు, కృష్ణ గూడెం ప్రజలు వయా అప్పిరెడ్డిపల్లి మడూరు మీదుగా జనగాం వెళ్లాల్సిందిగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఎక్కువ ఉండడం వలన వాగులు, వంకలు, నదుల వద్ద వరద ప్రమాదం అధికంగా ఉంటుందని కావున ఎవరు చేపల వేటకు వెళ్లవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని అన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



–జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్.

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1.జిల్లాలో భారీ వర్షాలతో చెరువులు,వాగులలో ప్రవాహం ఎక్కువగా వున్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలనీ, అవసరం ఐతే తప్ప బయటకి రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా వుండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్ అన్నారు . ఎస్పీ కిరణ్ ఖరే, IPS గారి ఆదేశాలతో చిట్యాల మండలం నైన్ పాక, భూపాలపల్లి మండలం మొరంచపల్లిలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, సిఐ మల్లేశ్ లతో కలిసి మొరంచ వాగు వరదను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి గారు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుసుందున విద్యుత్తు స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని అన్నారు. భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉందని, వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు. గోదావరి, మానేరు నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు, ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూ డదన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు నది దగ్గరకు సెల్ఫీలు తీసుకో వడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. విపత్కర పరిస్థితిలో ప్రజలకు సేవలందచడానికి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎటువంటి సహాయం కావాలన్నా Dail 100కి లేదా స్థానిక పోలీస్ అధికారులకి ఫోన్ చేయాలని అదనపు ఎస్పీ గారు సూచించారు.

# సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి





– లేనిచో ఉద్యమాలను ఉధృతం చేస్తాం

– టిజిఈ జేఏసి నాయకుల ఉద్ఘాటన

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సిపిఎస్)ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని కోరుతూ ఆదివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు,జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటి (టిజిఈ జేఏసి)ములుగు జిల్లా ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పెన్షన్ విగ్రహ దినాన్ని ఉద్దేశించి టిజీఈ జేఏసీ చైర్మన్ పోలు రాజు,వివిధ సంఘాల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల నాయకులు మాట్లాడుతూ..01 సెప్టెంబర్ 2004 నుండి అమల్లోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రద్దుచేసి ఉద్యోగులకు భరోసా ఇవ్వాలని,పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని,పెన్షన్ఉద్యోగుల హక్కు అని సిపిఎస్ పేరును మార్చి యుపిఎస్ అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం కొత్త మోసానికి తెరతీసిందని, ఇది ఉద్యోగులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే శరణ్యమని,లేనిచో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యమత్యంతో ప్రభుత్వాల పై ఉద్యమాలను ఉధృతం చేసి ఓపిఎస్ ను సాధించుకుంటామని అన్నారు.సిపిఎస్ ఉద్యోగులు చాలామంది పెన్షన్ రాక తమ కుటుంబాలను పోషించు కోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి తక్షణమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి పాత పెన్షన్ విధానాన్ని తెలంగాణలో పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టీయుటిఎస్ అధ్యక్షుడు శిరుప సత్యప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి,టిటియు అధ్యక్షుడు మహ్మద్ సర్వర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు హట్కర్ సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు,టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏఎస్ రావు, సేవాలాల్ సేన అధ్యక్షుడు సునీల్,ప్రధాన కార్యదర్శి కుమార్ పాడ్య,విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు పి.సారయ్య,ప్రధాన కార్యదర్శి బి.రామ్మూర్తి, టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# జలదిగ్బంధంలో గార్ల మండలం...

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: ఎస్ ఐ ఎన్ జీనత్ కుమార్




గార్ల,సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి) : గార్ల మండల కేంద్రము లో శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు గార్ల మండలం జలదిగ్బంధంలో ఉండిపోయింది, గార్ల నుండి డోర్నకల్ వెళ్లే బంధం వాగు దగ్గర వర్షపు నీరు రహదారిపై నుండి భారీ వరద వెళ్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే గార్ల నుండి సత్యనారాయణపురం బయ్యారం వెళ్లే రహదారిలో పక్కనే ఉన్న పాకాల ఏటి నుండి రహదారిపై వర్షపు నీరు భారీగా చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి, గార్ల నుండి పోచారం వెళ్లే రహదారిలో గోపాలపురం సమీపంలో ఉన్న గంగమ్మ గుడి దగ్గర ఉన్న కాలువలో వర్షపు నీరు భారీగా చేరి రాకపోకలు నిలిచిపోయాయి అప్రమత్తమైన గార్ల మండల



ఎస్ ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి ప్రమాదకరంగా ఉన్న రహదారులపై భారీకేట్లు ఏర్పాటు చేసి ప్రజలను అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గార్ల మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అకాల వర్షం వల్ల ఆయా ప్రాంతంలోని రైతుల పంట పొలాలు మునిగిపోయాయి.

# భారీ వర్షాలపై మంత్రులు, సీఎస్ రివ్యూ







వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి సమీపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు పొంగి పొర్లుతున్నాయని, తహసిల్దారులు, ఇరిగేషన్ అధికారులు ఎంపీడీవోలతో బృందాలు ఏర్పాటుచేసి ఎలాంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 18004253434, మొబైల్ నంబర్ 9154252936 కు, జిడబ్ల్యూఎంసీలో టోల్ ఫ్రీ నెంబర్ 18004251980, 9701999645, 9701999676 మొబైల్ నంబర్లు ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షిస్తు ఫిర్యాదు అందిన వెంటనే ప్రత్యేక రెస్క్యూ బృందాలచే సహాయక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఖమ్మం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో అతి భారీ వర్షాలు దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో, అందుబాటులో వుండాలని ఆదేశించారు. పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపిఓ లు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వయంతో పనులు చేయాలనీ, జిల్లాలో కంట్రోల్ రూంను ఏర్పాటు




చేయాలని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి ప్రవహం అధికమైనట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని, విద్యుత్ వైర్లు తెగి పడిపోయినట్లయితే వెంటనే మరమత్తులు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రజలను తరలించేందుకు సమీపంలో క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వీలుగా సంసిద్దంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిస్థితి మెరుగుపడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.అత్యవసర సమయంలో బయటకు వెళ్లండిలి

### -విద్యుత్ పనిముట్లకు దూరంగా ఉండండి

### -అత్యవసర సమస్యలు ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వండి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి ):-జనగామ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజల విజ్ఞప్తి..భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు..ఏమైనా అత్యవసర సమయంలో మాత్రమే బయటకు వెళ్లాలి..పాత ఇళ్లల్లో ఎవ రైనా నివసించే వారు ఉంటే కొద్ది రోజులు తమకు తెలిసిన వారి ఇళ్లల్లో నివాసం ఉండగలరు..కరెంటు స్తంభాలు, పనిముట్ల దగ్గరకు ఉండ



రాదు..ఎక్కడైనా చెట్లు, స్తంభాలు, కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్, గ్రామ, పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు..ఎక్కడైనా అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపోతున్నాచో వాటి పక్కన ఉన్న రోళ్ళ పైకి వెళ్ళరాదు...రోడ్డుపై వాహనాలు వెళ్ళేటప్పుడు చిన్నగా జాగ్రత్తగా వెళ్ళగలరు..అనవసరంగా ఇంటి నుండి బయటికి రావొద్దు...వర్షం కురిసినప్పుడు చెట్ల కిందికి స్తంభాల కిందకి వెళ్ళ రాదు..వెళ్లి పిడుగు పాటుకు గురికాకూడదు.. పిల్లలు యువకులు సెల్ఫులు తీసుకోవడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు..

## గూళ్ళఅశోక్ కుమార్ సంతాప విగ్రహావిష్కరణ



నర్సంపేట/ప్రజాజ్యోతి :నర్సంపేట రాజపల్లె గ్రామం మండలం స్వగ్రామం లో వారి వ్యవసాయ క్షేత్రం లో కీ.శే. గూల్ల. అశోక్ కుమార్ దివంగత న్యాయవాది విగ్రహ ఆవిష్కరణ బార్ అషోషియేషన్ సీనియర్ న్యాయవాద అంబటి. శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యుల మధ్య ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవాది వృత్తి లో సుమారు 25 సంవస్తరాలు కొనసాగింఛీ గవర్నమెంట్ ప్లీడర్ గా, పబ్లిక్ ప్రాసీక్యూటర్ గా ఆత్మ సోసైటీ చైర్మన్ గా, చెన్నారావు పేట సొసైటీ చైర్మన్ గా రాజకీయంగా వివిద కీలక పదవులు అలకరింఛీ ప్రజల యందు మంచి పేరు మన్ననలు పొందిన వ్యక్తి అని తలలో నాలుకగా ఉండే వ్యక్తి అని ఈ సందర్భంగా విగ్రహం పై పూల మాల పుష్ప గుచ్చముతో శ్రద్ధాంజలి ఘటింఛీ వారి కుటుంబ సభ్యులు సతీమానిని కుమారుడు సాయి చరణ్ కుమార్తె మృనాలిని, రాకేష్ ను పరామార్శించారు, కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి, సంజయ్, రాజ్ కుమార్, మాధవ రావు, కిరణ్, పురోహితులు మరియు న్యాయవాది రంగనాధ స్వామి ఇతర న్యాయవాదులు గ్రామస్థులు నాయకులు నామల. సత్యనారాయణ పెండ్యాల. సధానందం తదితరులు పాల్గొని కార్యక్రమం ముగింపు చేశారు.

## జనగామ. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలి




జనగామ జిల్లా సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి ):- వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం%ం% లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 50 మంది పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ దారం అశోక్ , సెక్రటరీ మెతుకు అనంత రాములు , ట్రెజరర్ బెల్లీ శ్రీధర్ , క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గోడిశాల శివరామకృష్ణ , మండల సభ్యులు దేవునూరి రమణ , లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ప్రెసిడెంట్ లయన్ గోడిశాల శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి లయన్ కందుకూరు నాగరాజు కోశాధికారి లయన్ పార్శు సిద్దయ్య సభ్యులందరూ పాల్గొన్నారు..

## కొత్తగూడ మండలంలో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులులి



### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులులి

కొత్తగూడ సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి) : ములుగు అసెంబ్లీ మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ నుండి వేలుబెల్లి పొలారం గంగారం కు వెళ్లే పలు బాగులను కొత్తగూడ నుండి కొత్త పెల్లికి వెళ్లే ప్రధాన వాగులు అలాగే కొత్తగూడ ( గాంధీనగర్) నుండి పాకాలకు వెళ్లే వాగులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు .. అధికార ప్రతినిధి వజ్జ సారయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ రూప్సింగ్ అతి భారీ వర్షాలు నమోదైన కారణంగా నియోజక వర్గంలోని ప్రతి చెరువు కుంటలు వాగులు పొంగిపొర్లుతున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఇంతటి భారీ వర్షం లోను ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు విద్యుత్ సేవలను అందిస్తున్న విద్యుత్ అధికారులకు ... అలాగే వాగుల వద్ద పోలీస్ సిబ్బంది ప్రమాద హెచ్చరికలు ప్రజలకు సూచించి ఎప్పటికప్పుడు ప్రజల రక్షణ కోరుతూ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు కొత్తగూడ మండలంలో ఎప్పటికప్పుడు జరుగుతున్న అతి భారీ వర్షం వలన జరుగు నష్టాన్ని అధికారికంగా మంత్రి సీతక్కకు పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని వజ్జ సారయ్య తెలిపారు ప్రజలు చేపల వేటకు వెళ్ళరాదు విద్యుత్ స్తంభాలను తాకరాదు ప్రజలు వారి తమ తమ ఇంటిలోనే సురక్షితంగా ఉండాలని కోరారు.

## వాగులో కొట్టుకుపోతున్న యువకుడిని కాపాడిన. ఎస్ఐ కుశ కుమార్



కొత్తగూడ సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి):తాసిల్దార్ జూనియర్ అసిస్టెంట్ జనగం పాపారావు అభినందించిన. అధికారులుమహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండల సమీపంలోని గుంజేడుతోగు వాగులో గత రాత్రి చుంచ శివ అనే యువకుడు వాగు దాటుతూ ప్రమాదవశాత్తు కొట్టుకపోగా కాపాడిన. కొత్తగూడ పోలీసులు .. తాసిల్దార్ సిబ్బంది గంగారం మండలం గంగారాం గ్రామానికి చెందిన ముగ్గురు నర్సంపేట నుండి బైక్ పై వస్తుండగా కొత్తగూడ మండల కేంద్రం గాంధీనగరం సమీపంలోని గుంజేడుతోగు ను దాటుతుండగా వాగు ఉధృతకు శివ అనే యువకుడు వాగులో కొట్టుకుపోయాడు మిగిలిన ఇద్దరు బండిని వెనకకు తీసుకువెళ్లి చీకటిలో వెతికారు ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడ పోలీసులు. తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది వాగువద్దకు చేరుకున్నారు వాగు కు కొద్ది దూరంలో చెట్టును పట్టుకొని ఉన్న శివను గమనించిన పోలీసులు తాడుతో కాపాడడానికి ప్రయత్నించారు తాడు వరద తాకిడికి అక్కడికి చేరుకోలేకపోవడంతో తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పాపారావు ఈత కొట్టుకుంటే వెళ్లి శివకు తాడు కట్టి బయటికి తీసుకొచ్చారు. రాత్రి ధైర్యసహసాలు చేసి ప్రాణాలు కాపాడిన జనగం పాపారావును తాసిల్దార్ రమాదేవి ఎస్ఐ కుశ కుమార్ ను అభినందించారు

# వాగు ఉధృతిలో సుమారు 150 గొర్రెలు, మేకలు గల్లంతు

### ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే
### న్యాయం చేస్తానని భరోసా కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







దేవరుప్పుల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):- వరద ప్రవాహంలో దాదాపు 150 గొర్లు, మేకలు గల్లంతయిన ఘటన దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఉప్పల చంద్రయ్య, మహ్మద్ అంకోస్ కు గొర్లు, మేకలు ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకు పోయాయి. గ్రామ సమీపంలోని మాలాగు వాగు అవతలి ఒడ్డున మేపుకొని వాగు దాటుతుండగా గొర్ల కాపరులు మామూలుగా వస్తుందిలే అనుకొని గొర్రెలను, మేకలను వాగు దాటిస్తున్న క్రమంలో వరద ఉధృతి పెరగడంతో కొట్టుకుపోయాయి. గొర్రెల కాపరులను అధికారులు, నాయకులు సురక్షితంగా ఒడ్డుకు



చేర్పించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన సంఘటన గూర్చి బాధితులను వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో చేరవాణిలో మాట్లాడి బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చేయాలని తెలిపారు. వారి వెంట మండల స్పెషల్ ఆఫీసర్ డిఈఓ రాము, తహసీల్దార్ హుస్సేన్ ఎస్సై సృజన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, నాయకులు తోట కూరి పాండు కృష్ణ, కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, రెడ్డిరాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, ఓడపల్లి రవీందర్, పోతిరెడ్డి లీనారెడ్డి, రాజేష్ నాయక్, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, గుగులోతు రాజేందర్, కొంగరి ఉమేష్, సాత్విక్, అశోక్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడు పేరు పెట్టాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

పాలకుర్తి, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):-తెలుగు విశ్వవిద్యాలయానికి ఆదికవి పాల్కురికి సోమనాథుడు పేరు పెట్టాలని పలువురు వక్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమనాథ కళా పీఠం పాలకుర్తి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశ కన్వీనర్ గా డా. రాపోలు సత్యనారాయణ, కోఆర్డినేటర్ గా డా. వివి రావు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ప్రో. పిల్లలమర్రి రాములు, ప్రో. ఐ తిరుమలి, డా. సంగనభట్ల నరసయ్య వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన పాల్కుర్కి సోమనాథుడి పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం సమంజసంగా, గౌరవంగా ఉంటుందని తెలిపారు. సోమనాథుడు జానపద విజ్ఞాన సర్వస్వమని అనేక ప్రక్రియలకు ఆద్యుడని గుర్తు చేశారు. సోమనాథుడు పలు భాషల్లో రచనలు చేసినప్పటికీ, తెలుగు దేశీయతకు ప్రాధాన్యత ఇచ్చారని, బసవపురాణం, వృషదీప శతకం లాంటి రచనలు చేశారని 11వ శతాబ్దం నాటి పరిస్థితులను ప్రజల జీవన చిత్రాన్ని వివరించారని పలువురు వక్తలు వెల్లడించారు. సోమనాథుడు సమానత్వాన్ని ప్రబోధించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆదికవిగా పాల్కుర్కి సోమనాథుడిని గుర్తించాలని డిమాండ్



వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సోమనాథుడి పేరు పెట్టడం ద్వారా తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని గౌరవించినట్లు ఉంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో మంచి నిర్ణయం తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, ముషం దామోదర్ రావు, డా. ఆవపాటి జగదీష్, కల్వ మల్లికార్జునప్ప, డా. ద్యావనపల్లి సత్యనారాయణ, డా. ఆరూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బందు రాకపాయె..చేతికోచ్చిన పంట నెలపాలయె



ఇనుగుర్తి సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని రైతులు భారీగా నష్టయారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల కంటే ఇనుగుర్తి మండలంలో అధిక శాతం వర్షపాతం నమోదనైన విషయం అందరికి తెలిసిందే. కాని గాలి వాన అధికంగా ఉండటంతో రైతన్నలకు చేతికి వచ్చే పంట కాస్త నేలపాలైంది. అప్పోసప్పో బదలో సదలో చేసి పండించిన పంట ఇంకొక నెల రోజులైతే చేతికి వస్తుందని ఆశించిన రైతుకు దుఃఖం ఎదురైంది. మండలంలోని వీరారెడ్డి పల్లితండకు చెందిన ఇస్లావత్ వెంకన్న తనకు ఉన్న ఎకరం ఇరవై గుంటలో వేసిన మొక్క జొన్న పంట నెలపాలైంది. అంతేకాకుండా రూప్లతండకు రోడ్డు మంజురై సంవత్సరం కావస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పనులు జరగకపోవడంతో మా పోలాలు కొట్టుకుపోయాయని వాగులో బ్రిడ్జి నిర్మించివుంటే రూప్లతండ రైతు రైతులకు నష్టం జరిగేదని కాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా నెల రాలిన రైతుల యొక్క వివరాలను సేకరించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా మౌటం కుమారస్వామి.

హనుమకొండ, కమలాపూర్ సెప్టెంబర్ 01 ( ప్రజాజ్యోతి): ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా కమలాపూర్ గ్రామానికి చెందిన డా.మౌటం కుమారస్వామి ముదిరాజ్ ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. రావుల జగదీశ్వర్ ప్రసాద్ నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్బంగా డా. జగదీశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి సమస్యల పై పోరాడాలని జాతి సంక్షేమానికి కృషి చేయాలనీ ఆదేశించారు. కమలాపూర్ గ్రామానికి చెందిన మౌటం కుమారస్వామి గతంలో కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా, గౌరవ అధ్యక్షులుగా, కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గా జిల్లా ఉపాధ్యక్షులుగా.అధ్యక్షులుగా పని చేశారు. కమలాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జ్ గా పని చేశారు. కాకతీయ యూనివర్సిటీ లో పీహెచ్డీ పూర్తి చేసి మత్స్యకారుల సమస్యల పై చేపల ఉత్పత్తి పై అనేక



పరిశోదనా వ్యాసాలు, జాతీయ అంతర్జాతీయ పత్రికలలో ప్రచురితం చేశారు. ఈ సందర్బంగా డా. మౌటం కుమారస్వామి మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. రావుల జగదీశ్వర్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పై ముదిరాజ్ జాతి శ్రేయస్సుకు పాటుపడుతానని బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చే ఉద్యమం లో పాల్గొంటానని పేర్కొన్నారు.

# గణపతి మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబరు1.:ఆదివారం రోజున జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మంజూర్ నగర్, హైటెక్ కాలనీ లో నూతన గణపతి మండపం ప్రారంభోత్సవానికిభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, హాజరై రిబ్బన్ కట్ చేసి మండపాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు గణపతి మండపం నిర్మాణం కోసం స్థలాన్ని అందజేసిన పట్టాదారుడు, సుఖవాసి ఉమామహేశ్వర రావు,, కార్యక్రమంలో పాల్గొన్నభూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ కి,శిరుప అనిల్ కు , కాలనీ,వాసులందరూ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు: సామల లక్ష్మారెడ్డి, అధ్యక్షుడు :తూడి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు:కుప్పల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి: పిన్నింటి శ్రీనివాసరావు, కోశాధికారి :బొమ్మకంటి పవన్ కుమార్, పసునూటి సుమన్, కార్యదర్శి: పున్నమినేని శ్రీనివాసరావు, సట్ల సురేష్, రామారావు, సలహాదారుడు: గొల్ల శ్రీనివాస్, ఆరేపల్లి ఓదెలు, సహాయక కార్యదర్శి: చల్ల రవీందర్ రెడ్డి, గోపతి రాజు,పైతారి మహేష్, కాలనీ వాసులు సాదు



సదయ్య, వావిలాల హరీష్, సతీష్, రాజు, గార్లపాటి రామిరెడ్డి, వైకుంఠం, మహిళలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు ప్రజల అప్రమత్తంగా ఉండాలి

గంగారం ఎస్సై రవికుమార్



గంగారం మండల కేంద్రంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండా లని గంగారం ఎస్సై రవికుమార్ అన్నారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు భారీ వర్షాల వల్ల వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి చెరువుల మత్తడి దగ్గర వాగుల్లల్లో చేపల వేటకు వెళ్లకూడదువర్షంలో తడిచిన విద్యుత్ స్తంభాలు,తడి చేతులతో స్టార్టర్లు మోటార్లు, స్విచ్ బోర్డులు ముట్టుకోవద్దు.విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్లను కూడా ముట్టుకోవద్దు.ఇంట్లో ఇనుప తీగలపై దుస్తులు ఆరబెట్టుకోవద్దుఉరుములు, మెరుపుల సమయంలో డిష్ వైర్, టీవీ నుంచి తీసివేయాలివరద భారీగా చేరే ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయకూడదు వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితిలోనే బయటికి రావాలని ఆయన కోరారు

# నగర వ్యాప్తంగా పునరావాస కేంద్రాల ఏర్పాటు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- 400 మందికి పునరావాస కల్పన



వరంగల్ సిటీ, సెప్టెంబరు 01(ప్రజాజ్యోతి) :నగర వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా క మీషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రభావాన్ని ఎ జదుర్కొంటున్న ప్రాంతాల వారికి తాత్కాలికంగా పునరావాసం కల్పిం చడానికి బల్దియా వ్యాప్తంగా 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. వరంగల్ పరిధిలో శుభం గార్డెన్స్, గుజరాతి సమాజ్, బీరన్న కుంట స్కూల్, కాశీ కుంట చర్చ్, కె పి ఎస్ ఫంక్షన్ హా ల్, శివనగర్, ఏ టి ఆర్ ఫంక్షన్ హాల్ బట్టుపల్లి రోడ్డుతో పాటు హన్మ కొండ పరిధి 49వ డివిజన్ లో వి డి ఓస్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సుమారు 400 మంది పునరావాసం పొందుతున్నారని వారికి ఆహారపు పొట్లాలతో పాటుి రక్షణకు దుప్పట్లు అందజేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

# నీట మునిగిన తెలంగాణ కాలనీ



- పరిశీలించిన మేయర్ సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని తెలంగాణ కాలనీ వరద నీటితో మునిగిపోయింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. విషయం తెలుసుకున్న వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, స్థానిక కార్పొరేటర్ గుండు చందనా పూర్ణ చందర్ తో కలిసి ఆదివారం తెలంగాణ కాలనీలో పర్యటించారు. వరద కారణంగా మునిగిన లోతట్టు ప్రాంతాలను కాలని వాసులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీరు వెళ్లిపోయేందుకు సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తెలంగాణ కాలనీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనాథ్, సదానందం, రవీందర్, కిరణ్, శ్రీనివాస్, హరి లాల్, కరుణాకర్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో గురుకుల కళాశాల విద్యార్థినిల తరలింపు





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి) :ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో భారీ ఎత్తున వరద నీరు చేరింది. దీంతో కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యలతో కలిసి కళాశాలలో సందర్శించారు. రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఆవరణ మొత్తం వరద నీటితో ఉన్నట్లు గమనించి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులను హసన్ పర్తి లోని వినూత్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలకు తరలించాలని ఆదేశిస్తూ కలెక్టర్, ఎంపీ స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, కళాశాల సెక్రటరీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సీతక్క





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్1,(ప్రజాజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డివిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు,

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

పాలకుర్తి సెప్టెంబరు 01( ప్రజా జ్యోతి ) : పడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. మండలంలోని దర్దేపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందంభంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం చేయవలసి వస్తే అధికారుల సహాయం తీసుకోవాలని తెలిపారు.గ్రామాలలో చెరువులు మత్తడి పోసిన, చెట్లు ఇండ్లు కూలిపోయిన, రాకపోకలకు అంతరాయం కలిగిన సహాయక చర్యలు కోసం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఉన్నారు ఈ కార్యక్రమంలోతహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

- ప్రజా జీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోండి.
- కటాక్షపూర్ మత్తడి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయిస్తాం.
- మత్తడి పై నడుచుకుంటూ దాటిన మంత్రి సీతక్క





హనుమకొండ జిల్లా ప్రతినిదీ సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) : ఆత్మకూర్ జాతీయ రహదారిపై ఉన్న కటాక్షపూర్ మత్తడి పై హై లెవెల్ బ్రిడ్జి త్వరగా పూర్తయి విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపురం జాతీయ రహదారిని అనుకుని ఉన్న పెద్ద చెరువు మత్తడిని అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి 163 పైన ఉన్న కటాక్షం పెద్ద చెరువు మత్తడి పై హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ వర్షాలకు ఎవరి ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. మంత్రి సీతక్క ఎంపీటీసీల పోరం మాజీ మండల అధ్యక్షులు హర్షం వరుణ్ గాంధీ తో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు హర్షం అశోక్, పానుగోటి కోటి, గఫూర్, హర్షం రాజకుమార్, కాడబోయిన రవి యాదవ్, కాడబోయిన రాజ్ కుమార్, హల్వాల రవి, తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) : నడికూడ మండలం చర్లపల్లి,ముస్త్యాలపల్లి గ్రామాల్లో మృతిచెందిన శీలం నందిని,చాడ రాజిరెడ్డి,బొట్ల రాజయ్య కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



దేవరుప్పుల సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి): -దేవరుప్పుల మండలం వ్యాప్తంగా వాగులు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఈ సందర్భం గా కోలుకొండ గ్రామంలోని బ్రిడ్జి సమీపంలో గంగా మాతకు ఎమ్మె ల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు పరిసరాలను పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గణపతి ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశం.



హనుమకొండ జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి) : గణపతి నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి విగ్రహాలను ప్రతిష్టించే మండప నిర్వహకులతో పరకాల సిఐ క్రాంతి కుమార్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ విగ్రహా నిలబెట్టడం నుండి, నిమజ్జనం వరకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని,వేరే వాళ్ళ స్థలంలో పెట్టుకున్నట్లయితే వారి వద్ద నుంచి పర్మిషన్, కరెంట్ వారి నుండి పవర్ సప్లై పర్మిషన్, మైక్ సెట్ పర్మిషన్లు తీసుకోవాలని, విగ్రహాల వద్ద ప్రతిక్షణం ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాల న్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేయకుండా జాగ్రత్తలు వహించాలని తగు సూచనలు చేశారు. ఈ మధ్యకాలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అందరు కూడా అప్రమత్తమై ఉండాలని, కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాలలో, శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని, ఏమైనా సహాయం కావాలంటే 100 కి కాల్ చేయాలని వెంటనే తక్షణ సహాయం చేస్తామని సూచించారు.

# ఇనుగుర్తిలో గాలి వాన బీభత్సం....

- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇనుగుర్తి మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు
- పొంగిపోర్లిన వాగులు వంకలు
- వరదతో మునిగిన సబ్ స్టేషన్
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- అధిక సంఖ్యలో నష్టపోయిన రైతులు



ఇనుగుర్తి సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగిపోర్లి చెర్లకు మత్తిడ్లు పడ్డాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇనుగుర్తిలో అధిక వర్షపాతం నమోదై గుంటు చెరువులోని ఊయల సైతం మునగడం ఇదే మొదటి సారి అని గ్రామస్తులు భావిస్తున్నారు. విరారాలోకి వెలితే మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ చెరువుకు దగ్గరలో ఉంది. చెరువుకు గండిపడి సబ్ స్టేషన్ మునిగి విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ఇనుగుర్తి నుండి లక్ష్మీపూరం వెళ్ళె ప్రధాన రహదారి మరియు ఇనుగుర్తి నుండి నెక్కొండ వెళ్ళె ప్రధాన రహదారి వర్షానికి కొట్టుకొపోవడంతో రాకపోకలు నిలిచాయి. అంతేకాకుడా రైతులకు చేతికోచ్చిన పంట నేలపాలైనందని లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం నేలరాలిన పంటల యొక్క వివరాలను సేకరించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు





# బిలీయనీర్స్‌లో ముంబై తర్వాత హైదరాబాదే

**హైదరాబాద్ :** ఇండియాలో బిలియనీర్లు పెరుగుతున్నారా? స్టాక్ మార్కెట్ రాకెట్ మాదిరిగా దూసుకుపోతోంది.. మరి బిలియనీర్ల మాటేంటి? ఇండియాలో ఎవరు కుబేరులయ్యారు? టాప్‌లో ఏ సిటీ ఉంది? ఇందులో హైదరాబాద్ స్థానమెంత? చివరి స్థానం ఎవరు? చాలామంది టాప్ ఉన్నత స్థాయి వర్గాలు చ ర్చించుకుంటున్నాయి. తాజాగా హురూన్ ఇండియా ఫుల్‌స్టాప్ పెట్టిందా? లోతుల్లోకి వెళ్దాం..చైనా రాజధాని బీజింగ్ బిలియనీర్లు కేరాఫ్‌గా మారింది. చైనా రాజధాని బీజింగ్ నుంచి ఎక్కువ మంది బిలియనీర్లు వచ్చేవారు. దాన్ని అధిగమించింది ముంబై సిటీ. ఒకప్పుడు బీజింగ్ నుంచి 91 మంది రాగా, ముంబై 92 మంది బిలియనీర్లకు కేరాఫ్‌గా మారింది.ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బిలియనీర్ రాజధానిగా ముంబై మారింది. ప్రపంచంలో బిలియనీర్ల పరంగా చూస్తే న్యూయార్క్ (119) తొలి స్థానం, లండన్ (97) తర్వాత మూడవ స్థానంలో ముంబై నిలిచింది. మరో నాలుగేళ్లలో సెకండ్ ప్లేస్‌కు ముంబై చేరుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2014 పేరుతో దేశంలోని కుబేరుల జాబితాను విడుదల చేసింది. ఇండియాలో అత్యంత సంపద కలిగిన వ్యక్తిగా బిజినెస్ మేన్ అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ టాప్ వన్‌లో నిలిచారు. సంపద విలువ ఏడాది కాలంలో 95శాతం పెరిగి అక్షరాలా 11.6 లక్షల కోట్లకు చేరింది. ఆ తర్వాత ముకేష్ అంబానీ 10.14 లక్షలో సెకండ్ ప్లేస్‌లో నిలిచారు.పదేళ్ల కిందట టాప్ -10లో ఉండే అదానీ, ఇప్పుడు ఫస్ట్ ప్లేస్ దక్కించుకున్నారు. ఆ తర్వాత హెచ్‌సీఎల్ అధినేత శివనాడార్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్, సన్ ఫార్మాలు వరుసగా మూడు, నాలుగైదు స్థానాల్లో నిలిచారు. రాష్ట్రాల పరంగా చూస్తే కుబేరుల జాబితాలో మహారాష్ట్ర తొలిస్థానం సొంతం చేసుకుంది. ఆ తర్వాత ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు



వరసగా నిలిచాయి. టాప్ 10లో ఏపీ చోటు దక్కలేదు. నాలుగేళ్ల కిందట ఆరో స్థానంలో నిలిచిన తెలంగాణ.. ఇప్పుడు ఐదుకి ఎగబాకింది.బిలియనీర్లకు కేరాఫ్‌గా మెట్రోపాలిటిన్ సిటీలు నిలుస్తున్నాయి. 386 మంది బిలియనీర్లతో ముంబై అగ్రస్థానం దక్కించుకుంది. నాలుగేళ్ల కిందట 217 మంది మాత్రమే ఉండేవారు. సెకండ్ ప్లేస్‌లో న్యూఢిల్లీ నిలిచింది. 217 మంది బిలీయనీర్లు అక్కడి నుంచి వచ్చారు. నాలుగేళ్ల కిందట అందులో సగం ఉండేది. కుబేరు లకు కేంద్రంగా మారుతోంది హైదరాబాద్. ధనవంతుల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూ వస్తోంది. నాలుగేళ్ల కిందట కేవలం హైదరాబాద్ నుంచి 50 మంది మాత్రమే ఉండేవారు.. ప్రస్తుతం 104 మంది బిలియనీర్లు ఉన్నారు. ఈ విషయంలో బెంగూళూరును వెనక్కి నెట్టేసింది. దీని తర్వాత బెంగుళూరు 100 మందితో నాలుగులో స్థానంలో నిలిచింది. తర్వాత చెన్నై నిలిచింది.తెలంగాణ నుంచి దివీస్ లేబరేటరీస్, పిచ్చిరెడ్డి-మేఘా ఇంజనీరింగ్, కృష్ణారెడ్డి-మేఘా ఇంజనీరింగ్, పార్థసారథి-హెటెరో ల్యాబ్స్, అపర్ణ కన్ స్ట్రక్షన్స్, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ వంటి కంపెనీలు నిలిచాయి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ బలమైన ఆర్థిక శక్తిగా నిలుస్తోందని చెప్పవచ్చు.

## బారి వర్షాలకు నష్ట పోయినవారికి ఆర్థిక సహాయం చేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి



పాలకుర్తి సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి ): మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పసిలాది వెంకన్న ఇల్లు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం పరంగా సహకారం అందేలా చూస్తామని తెలిపారు. అనం తరం గ్రామ చెరువు మతడిని పరిశీలించినారు. వారితో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,చిలువేరు కృ ష్ణమూర్తి, మల్లారెడ్డి పోగు శ్రీనివాస్,గోనే దామోదర్ రెడ్డి, పసలాది యాకస్వామి, చిలువేరు సంపత్,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సిఐ హరికృష్ణ

హనుమకొండ,కమలాపూర్ సెప్టెంబర్ 01( ప్రజాజ్యోతి): హన్మ కొండ జిల్లా కమలాపూర్ మండలం ప్రజలకు సీఐ హరికృష్ణ సూచనలు. రెండు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాలు కారణంగా చెరువులు, కుంటలు నిండిపోవడం జరిగిందని. మత్తడిపడే అవకాశం ఉందని. అత్యవసర పరిస్థితుల్లోనే బయటికి రావాలని. పొలాల కాడికి వెళ్లే రైతులు వర్షాలు కారణంగా విద్యుత్ షాక్ గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి. అదేవిధంగా అంబాల నుండి పరకాల వెళ్లే ప్రయాణికులు కంటాత్మకూర్ దగ్గర వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. ప్రజలు ఎవరు వాగు దాటలేని పరిస్థితుల్లో ఉంది కాబట్టి వయా హనుమకొండ నుండి అంబాల, గోనిపర్తి , మదన్నపేట,శనిగరం మీదిగా పరకాలకు వెళ్లాల్సిందిగా మనవి. అదేవిధంగా పరకాల నుండి వచ్చే ప్రజలు కూడా వయా శనివారం, మదన్నపేట్, అంబాల,మీదిగా హనుమకొండకు వాళ్ళ గమ్యస్థానానికి చేరుకోని అప్రమత్తంగా ఉండాలని పోలీస్ వారి విజ్ఞప్తి.

## ఫ్లాష్ ఫ్లాష్

మహబూబాబాద్ జిల్లా పట్టణంలోని రాళ్ళ వాగులో డిసిఏం బోల్తా. ఒకరు గల్లంతు 4గురు వ్యక్తులు ప్రాణభయంతో విలవిలలా డుతున్నారు....

